



# ఈకాలం

వార్త

THE HONEST TELUGU DAILY

శనివారం 11 - 04 - 2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :163 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల









## గ్రేట్ అచీవ్మెంట్!

ఈకాలం హైదరాబాద్

### ఆదిలాబాద్ ఆర్టీవో అధికారులకు జాతీయ రోడ్డు భద్రత ఎక్సలెన్స్ అవార్డు



ఆదిలాబాద్ ఆర్టీవో అధి కారులు జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా పనిచేశారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్య క్రమాలకుగాను రెండవ జాతీయ రోడ్డు భద్రత ఎక్స్లెన్స్ 2026 అవార్డు దక్కింది. ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మోటార్ వెహికిల్స్ డిపార్ట్ మెంట్ టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ (AIFMVDETOA) బెంగ ళూరు తరపున ఈ అవార్డు ప్రదానం చేశారు. బెంగ ళూరు యెలహంకలోని రామాడా బై విండ్హామ్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందజేశారు. ఈ కార్య క్రమానికి కర్ణాటక రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**అవార్డు గ్రహీతలు** ఇండివిజువల్ విభాగంలో బెస్ట్ పర్ఫార్మర్ అవార్డు పొందిన వారిలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పి. రవీందర్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె. హరేంద్ర కుమార్ ఉన్నారు. వీరి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలో 800 మంది విద్యార్థులతో "అమ్మా..నాన్న.. దయచేసి నెమ్మదిగా డ్రైవ్ చేయండి.. నాకు భయమేస్తుంది" అనే క్యాప్షన్ తో మానవ గొలుసు పర్ఫామెన్స్ అత్యంత ఆసక్తిని రేపింది. ఈ కార్యక్రమం ద్వారా సాంప్రదాయంగా ఉన్న Engineering, Education, Enforcement తో పాటు 4వ 'E'– Emotion (భావోద్వేగం) అనే కొత్త ఆలోచనను అధికారులు తెరకెక్కించారు. దీంతోపాటు హైడ్రోజన్ బెలూన్ ప్రచారం, రోడ్డు భద్రత నినాదాలు అన్ని కూడా కొత్త తరహాలో ఉండడంతో జాతీయస్థాయిలో ఆదిలాబాద్ జిల్లా అధికారులకు గుర్తింపు వచ్చింది. అవార్డు గ్రహీత అధికారులను జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులు అభినందించారు.




## మహిళలకు రూ.3వేలు,

### ఆరు నెలల్లో యూసీసీ అమలు

## బెంగాల్‌లో భాజపా మ్యానిఫెస్టో

ఈకాలం హైదరాబాద్



పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప్ పత్ర' పేరుతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం దీన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వ 15 ఏళ్ల పాలన పశ్చిమబెంగాల్‌కు ఒక పీడకల అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం భయంతో జీవిస్తున్నారని.. వారు మార్పు కోరుకుంటున్నారని అమిత్‌షా అన్నారు. పేజి 2లో ▶

### అలా వ్యాజ్యాలు వేసే కంటే..

### మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి: సుప్రీం కోర్టు

ఈకాలం హైదరాబాద్



2లో..

- వృత్తిపై శ్రద్ధ పెట్టండి: వరుసగా 25 పిల్స్ దాఖలు చేసిన న్యాయవాది సచిన్ గుప్తాపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కోర్టులో వ్యాజ్యాలు వేసే కంటే ముందు తన వృత్తిపై శ్రద్ధ పెట్టాలని హితవు పలికింది.
- ముందుగా అధికారులను కలవండి: ఏదైనా సమస్య ఉన్నప్పుడు నేరుగా కోర్టుకు రాకుండా, తొలుత సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించాలని స్పష్టం చేసింది. అక్కడ సమస్య పరిష్కారం కాకపోతేనే కోర్టును ఆశ్రయించాలని సూచించింది.

## ట్రంప్ చెప్పినా..

### లెబనాన్‌పై వెనక్కి తగ్గని ఇజ్రాయెల్!

ఈకాలం హైదరాబాద్



లెబనాన్‌పై దాడులను ఆపాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజ్ఞప్తి చేసినప్పటికీ ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రెండు పట్టణాలపై ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు జరిపాయని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని లెబనాన్ ఆరోపించింది. అందుకే హెజ్‌బొల్లా ప్రతీకార దాడులు జరిపినట్లు పేర్కొంది. అయితే, లెబనాన్‌లో దాడులు ఆపకపోతే అమెరికాతో జరిపే శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరించిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. పేజి 2లో ▶

## రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు.. 9.62 లక్షల ఉద్యోగాలు: పార్థసారథి

ఈకాలం హైదరాబాద్



2లో..

అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం క్యాబినెట్ భేటీ జరిగింది.

## తిరోగమనంలో కాంగ్రెస్ పార్టీ

ఈకాలం హైదరాబాద్

- తెలంగాణపై పట్టు కోల్పోయిన అధిష్ఠానం
- రేవంత్ చెప్పు చేతల్లో పిసిసి బందీ
- పదవుల కోసం అయితే అధికార పార్టీ వీడుతానా
- మీడియాతో జీవన్ రెడ్డి వెల్లడి



2లో..

## జగన్ అంటే బొత్సకు

### భయంతో కూడిన బాధ: పయ్యావుల



ఈకాలం హైదరాబాద్

- మొసలి కన్నీరు: రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసింది వైకాపా ప్రభుత్వమేనని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు సీమపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమని పయ్యావుల మండిపడ్డారు.

2లో..

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం.. ప్రధానికి ఆహ్వానం

ఈకాలం హైదరాబాద్



2లో..

## సమ్మక్క-సారలమ్మ వర్సిటీ, ఐఐటీ హైదరాబాద్ మధ్య ఒప్పందం

ఈకాలం హైదరాబాద్

హైదరాబాద్: సమ్మక్క-సారలమ్మ గిరిజన వర్సిటీ- ఐఐటీ హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర గిరిజన వర్సిటీని తొలుత మహబూబ్‌నగర్‌లో పెట్టాలనుకున్నామని, కానీ, కేంద్రం ములుగులోనే గిరిజన వర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు.



2లో..

## మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

ఈకాలం హైదరాబాద్

- అప్పుడు మూడు రాజధానులని ఎందుకు అన్నారు
- ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుకైనా పేర్చారా
- ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు
- పులివెందులకు అవి గొడ్డలి పేరు పెట్టాలి
- అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి



2లో..



# ‘వైభవో’పేతం..

## ఆర్సీబీపై రాజస్థాన్ ఘన విజయం

గువాహటి: ఐపీఎల్ 2026లో భాగంగా గువాహటి వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీపై రాజస్థాన్ రాయల్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బెంగళూరు నిర్దేశించిన 202 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ 18 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (78; 26 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సులు) సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. ధ్రువ్ జురెల్ (81; 43 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులు), రవీంద్ర జడేజా (24) పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. జైస్వాల్ (13), రియాన్ పరాగ్(3), హెట్‌మయర్ (0) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. లక్ష్యఛేదనలో వైభవ్ ఔటైన తర్వాత రాజస్థాన్ ఓ దశలో తడబడింది. అయితే.. జురెల్, జడేజా క్రీజులో పాతుకుపోవడంతో చివరికి విజయం సాధించింది. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్య, హేజెల్‌వుడ్ రెండేసి వికెట్లు తీశారు. మిగతా బౌలర్లు విఫలమయ్యారు.

వాయిదాలు కట్టలేక.. జైలుకు వెళ్లా: ముకుల్ చౌదరి తండ్రి దాలిప్ అంతకు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లలో రజత్ పాటిదార్ (63; 40 బంతుల్లో, 4 ఫోర్లు, 4 సిక్సులు) హాఫ్ సెంచరీతో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లీ (32; 16 బంతుల్లో 7 ఫోర్లు), వెంకటేశ్ అయ్యర్ (29లి; 15 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సులు) రొమారియో షెఫర్డ్ (22; 11 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. ఫిల్ సాల్ట్ (0), దేవ్‌దత్ పడిక్కల్ (14), కృనాల్ పాండ్య (1) జితేశ్ శర్మ (5), టిమ్ డేవిడ్ (13) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, రవిబిష్ణోయ్, బ్రిజేశ్ శర్మ తలో 2 వికెట్లు పడగొట్టారు. సందీప్ శర్మ, జడేజా చెరో వికెట్ తీశారు.



## వాయిదాలు కట్టలేక.. జైలుకు వెళ్లా: ముకుల్ చౌదరి తండ్రి దాలిప్



ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌ను గెలిపించి హీరో అనిపించుకున్నాడు ముకుల్ చౌదరి (వీబనిబశ్రీ జష్ట్రశీబనష్ట్రుతీఎ). కోల్‌కతా నైట్‌రైడర్స్ నుంచి మ్యాచ్‌ను లాగేసిన ముకుల్ క్రికెట్ ప్రయాణం అంత సులువుగా సాగలేదు. అతడి తండ్రి ఒకదశలో తీసుకున్న లోన్ వాయిదాలు కట్టలేక జైలుకు వెళ్లిన రోజులూ ఉన్నాయి. ఇదే విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో ముకుల్ తండ్రి దాలిప్ వెల్లడించారు. తన కుమారుడి కెరీర్ కోసం ఎన్నో కష్టాలు పడినట్లు పేర్కొన్నారు. ముకుల్ పుట్టినప్పుడే తనను క్రికెటర్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ధోనినే రోల్‌మోడల్.. ముకుల్ ది పర్‌ఫెక్ట్ ఫినిషర్!

“నేను 2003లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశా. ఆ ఏడాదే నాకు వివాహమైంది. నాకు కుమారుడి పుడితే అతడిని కచ్చితంగా క్రికెటర్‌ని చేయాలనుకున్నా. మరుసటి ఏడాది ముకుల్ జన్మించాడు. చిన్నప్పటి నుంచే అతడిని క్రికెట్ వైపు మళ్లించా. చాలా మంది తమ పిల్లలను క్రికెటర్లుగా మార్చారు కదా.. నేనెందుకు చేయకూడదు? అనుకొనేవాడిని. నేను రాజస్థాన్ ప్రభుత్వ ఉద్యోగం కోసం కష్టపడినా రాలేదు. దీంతో రియల్ ఎస్టేట్ రంగంలోకి వెళ్లా. కానీ, ఆర్థికంగా నిలకడ లేదు. అయినా సరే ముకుల్‌ను ఆటగాడిగా తీర్చిదిద్దాలని సంకల్పించా. 2016లో ఎస్‌బీఎస్ క్రికెట్ అకాడమీలో చేర్చాను. మాకు శిఖర్ కాస్త దగ్గర టౌన్. దాదాపు 70 కి.మీల దూరం ఉంటుంది. అతడిని అక్కడ ఎన్‌రోల్ చేసినప్పుడే నాకు ఒకటి అర్థమైంది. తగినంత డబ్బు లేదని.. నా ఇంటిని అమ్మేశా. దాదాపు రూ.21 లక్షలు వచ్చాయి. మొత్తం నా అకౌంట్‌కు పంపించమని అడిగా. ఆ తర్వాత ఏడాదే ఓ హోటల్‌ను ప్రారంభించా. దాని కోసం లోన్ తీసుకున్నా. కానీ, ఆదాయం సరిగా లేకపోవడంతో ఇన్‌స్టాల్‌మెంట్లను సమయానికి కట్టలేకపోయా. ఓ సందర్భంలో జైలుకూ వెళ్లా. అయితే, ఎప్పుడూ మోసం చేయాలని అనుకోలేదు” అని దాలిప్ వెల్లడించారు.

వాళ్లంతా వదిలేశారు..

“ఇదంతా చూసిన తర్వాత మా బంధువులు నన్నొక మూర్ఖుడిలా చూశారు. అందరూ నన్ను పట్టించుకోవడం మానేశారు. నీతోపాటు నీ కొడుకు జీవితాన్ని నాశనం చేస్తున్నవంటూ లేనిపోని మాటలు అన్నారు. కొందరైతే నా మొహం మీదే అనేవారు. అదే నన్ను, నా కుటుంబాన్ని మరింత దృఢంగా మార్చాయి. అలాంటి కఠిన మాటలు విన్న తర్వాత.. నా కుమారుడిని ఎలాగైనా పెద్ద క్రికెటర్‌ను చేయాలని కృతనిశ్చయంతో పనిచేయడం మొదలుపెట్టా” అని దాలిప్ వ్యాఖ్యానించారు. ఐపీఎల్‌లో రూ.2.60 కోట్లు సొంతం చేసుకోవడంతో తన తండ్రి లోన్స్‌ను క్లియర్ చేసేస్తానని ఇంతకుముందు ముకుల్ కూడా ఓ సందర్భంలో అన్నాడు.

## విరాట్‌లా చురుకైన అథ్లెట్: ముకుల్‌పై కోచ్ ప్రశంసలు



ఇంటర్నెట్ డెస్క్: లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ యువ సంచలనం ముకుల్ చౌదరి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాడు. కోల్‌కతాపై లఖ్‌నవూను గెలిపించాడు. అయితే, ముకుల్‌ను జట్టులోకి ఎలా తీసుకొచ్చామో ఎల్ఎస్‌జీ ప్రధాన కోచ్ జస్టిన్ లాంగర్ వెల్లడించాడు. వీడియో అనలిస్ట్ చేసిన సూచన మేరకు మినీ వేలంలో ముకుల్‌ను తీసుకున్నట్లు తెలిపాడు. రూ.30 లక్షల బేస్ ప్రైస్‌తో వచ్చిన అతడిని రూ.2.60 కోట్లకు లఖ్‌నవూ తీసుకుంది.

ధోనినే రోల్‌మోడల్.. ముకుల్ ది పర్‌ఫెక్ట్ ఫినిషర్!

“కొన్ని నెలల కిందట ట్రైనింగ్ క్యాంప్‌లో మేం అతడిని చూశాం. భారత్‌లో అద్భుతమైన టాలెంట్ ఉంది. మొదటిసారి అతడిని ఎంపిక చేసుకున్నాం. మా డేటా అనలిస్ట్ శ్రీనివాస్‌కే ఈ క్రెడిట్. ‘కోచ్.. మనం ఈ పిల్లాడిని తీసుకుందాం’ అని నాకు సూచించారు. వేలంలో మేం అతడి కోసం వెళ్లాం. అదృష్టవశాత్తూ మా జట్టులో చేరాడు. నాకు అతడిలో బాగా ఇష్టమైన అంశం.. ముకుల్ మంచి అథ్లెట్. వికెట్ల మధ్య పరుగెడుతుంటే విరాట్ కోహ్లీ గుర్తుకొచ్చాడు. అతడిలానే మంచి రన్నర్. మా ప్రాక్టీస్ మ్యాచుల సమయంలో ముకుల్‌తో మాట్లాడా. అతడి మాటలు వింటుంటే.. ఇప్పటికే 300కి పైగా మ్యాచులు ఆడాడేమో అనిపించింది. అతడికి మంచి పవర్ హిట్టింగ్ ఉంది. ఇలాంటి కాంబినేషన్ అరుదుగానే ఉంటుంది. ఇప్పటికీ అతడు చాలా తక్కువ క్రికెట్ ఆడాడు. అయితే టిమ్ డేవిడ్, ఆండ్రూ రస్సెల్ వంటి ప్లేయర్లను గుర్తుకు తెచ్చాడు. వారు కూడా తమ కెరీర్‌లను ఇలాగే ఫినిషింగ్ చేస్తూ నిర్మించుకున్నారు. మేం కూడా అతడిని అలానే వినియోగించుకుంటాం. ఇప్పుడు ముకుల్ వయసు కేవలం 22 ఏళ్లే. ఇంకా కుర్రాడే. పరుగుల దాహంతో ఉన్నాడు. ఇప్పుడీ ఆటతీరుతో ముకుల్ తల్లిదండ్రులు, కుటుంబం గర్వంగా ఫీలవుతారు” అని లాంగర్ వెల్లడించాడు.

ముకుల్ గురించి ముందే చెప్పిన అర్జున్

ముకుల్ చౌదరి హార్డ్ హిట్టింగ్ గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో లఖ్‌నవూ ఆటగాడు అర్జున్ తెండూల్కర్ ముందే చెప్పాడు. “ముకుల్ చౌదరి అద్భుతంగా సిక్స్‌లు కొడతాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో చాలాసార్లు చూశా. చాలా

## టీ20 మ్యాచ్‌లో 9 వికెట్లు..

## లారా కార్డోసో

దుబాయ్: క్రికెట్లో బ్రెజిల్ క్రికెటర్ లారా కార్డోసో ప్రపంచ రికార్డు సృష్టించింది. ఈ ఫాస్ట్ బౌలర్ ఒకే ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లు పడగొట్టింది. బీసీఏ కలహారి మహిళల టీ20 టోర్నీలో లెసోతో జట్టుపై లారా (9/4) ఈ ఘనత సాధించింది. మూడు ఓవర్లే వేసిన ఆమె.. తన తొలి ఓవర్లో హ్యాట్రిక్ చేసింది. రెండో ఓవర్లో నాలుగు వికెట్లు, మూడో ఓవర్లో రెండు వికెట్లు పడగొట్టింది. ఈ క్రమంలో సోనమ్ యషె (భూటాన్, 8/7, మయన్మార్‌పై 2025లో) పేరిట ఉన్న ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక వికెట్ల రికార్డును బద్దలు కొట్టింది. పురుషులు, మహిళల క్రికెట్లో ఏ ప్లేయర్ ఒక ఇన్నింగ్స్‌లో ఇన్ని వికెట్లు తీయలేదు. లారా విజృంభణతో 202 పరుగుల ఛేదనలో లెసోతో 6.2 ఓవర్లలో 13 పరుగులకే కుప్పకూలింది.



...ed at sunday printing press,
... Editor : Devender Nukala.